## ప్రాచీనం నుంచి ఆధునికం వరకు..

# విద్యా విధానాలు!

**విద్యా దృక్పథాలు.. మొత్తం 20 ప్రశ్నలు, 10 మార్కులతో డీఎస్సీ ఎస్‌జీటీలో విజయం సాధించడంలో కీలకపాత్ర పోషించే విభాగమిది! ఈ సబ్జెక్టును తొలిసారిగా డీఎస్సీ-2012లో ప్రవేశపెట్టారు. గత డీఎస్సీలో ఇచ్చిన ప్రశ్నలను పరిశీలిస్తే అన్ని పాఠ్యాంశాలకూ సమాన ప్రాతినిధ్యం కల్పించినట్లు అర్థమవుతుంది. ఈ నేపథ్యంలో పాఠ్యాంశాలు, ముఖ్యమైన అంశాలు, మాదిరి ప్రశ్నలపై ఫోకస్..**

విద్యార్థి సంపూర్ణ మూర్తిమత్వాన్ని సాధించే కోణంలో.. విద్యా దృక్పథాలు సబ్జెక్టును డీఎస్సీ ఔత్సాహికులు అధ్యయనం చేయాల్సి ఉంటుంది. అప్పుడే పరీక్షలో ఎలాంటి ప్రశ్నలు వచ్చినా, తేలిగ్గా సమాధానాలు రాయవచ్చు. విద్యా హక్కు చట్టం (ఆర్‌టీఈ)-2009 ప్రకారం విద్యా దృక్పథాలు సిలబస్‌లో వివిధ అంశాలను పొందుపరిచారు.

### పాఠ్యాంశాలు:

1. భారతదేశంలో విద్యా చరిత్ర, లక్ష్యాలు, కమిటీలు.
2. ఉపాధ్యాయ సాధికారత లేదా ఉపాధ్యాయ వికాస అభివృద్ధి.
3. భారతదేశంలో వర్తమాన విద్యా సంబంధిత అంశాలు.
4. చట్టాలు-హక్కులు (2009-10), బాలల మానవ హక్కులు.
5. జాతీయ పాఠ్యప్రణాళిక చట్రం-2005.

### భారతదేశంలో విద్యా చరిత్ర, లక్ష్యాలు, కమిటీలు

భారతీయ సమాజంలో మొదట్లో గురువు గృహమే పాఠశాల. తర్వాత ఆశ్రమాలు, ఆ తర్వాత పాఠశాలలు ఆవిర్భవించి విద్యా విధానం ఆసక్తికరంగా మారింది. ఈ పాఠ్యాంశంలో ప్రధానంగా ఉండే అంశాలు.. ప్రాచీన కాలంలో విద్యా విధానం, మధ్యయుగంలో విద్యా విధానం, ఆధునిక కాలంలో విద్యా విధానం. వీటితో పాటు భారతీయ విశ్వవిద్యాలయాల చట్టం-1904 ప్రధానమైంది.

* స్వాతంత్ర్యం తర్వాత ఏర్పడిన రాధాకృష్ణన్ విశ్వవిద్యాలయ విద్యా కమిషన్; మొదలియార్ కమిషన్; కొఠారి కమిషన్; ఈశ్వరీ భాయ్ పటేల్ కమిటీ; 1986 జాతీయ విద్యా విధానం; ఆచార్య రామమూర్తి కమిటీ; ఎన్.జనార్దన్‌రెడ్డి కమిటీ; యశ్‌పాల్ కమిటీ వంటి వివిధ కమిటీల విద్యా విధాన అంశాలను పరిశీలించి, అవగాహన పెంపొందించుకోవాలి.
* విద్య-అర్థం, ధ్యేయం; విద్యకు రాజ్యాంగం కల్పించే సదుపాయాలు; యూనివర్సల్ ఎలిమెంటరీ విద్య వంటి అంశాలపైనా దృష్టిసారించాలి.

**ఉదాహరణలు:**

* 'గురుకుల విద్య'ను శిష్యులకు ఏ వయసులో ప్రారంభించేవారు? (2)

  1) 12 ఏళ్లు 2) ఐదేళ్లు 3) ఎనిమిదేళ్లు 4) 14 ఏళ్లు

* ప్రాచీన భారతదేశంలో విద్యకు పునాది? (1)

  1) జ్ఞానమీమాంస 2) మూర్తిమత్వ సాధన 3) స్వావలంబన 4) పైవన్నీ

* భారతదేశంలో ఆధునిక విద్యకు పితామహుడు ఎవరు? (2)
  1) మైఖేల్ గ్రాంట్ 2) చార్లెస్ గ్రాంట్ 3) ఆబ్బెర్ట్ ఫోర్స్ 4) విల్‌బల్ ఫోర్స్

* ఉడ్స్ డిస్పాచ్ ప్రతిపాదించిన సంవత్సరం? (3)
  1) 1867 2) 1884 3) 1854 4) 1889

## ఉపాధ్యాయ సాధికారత

గురువు అంటే అంధకారం నుంచి వెలుగులోకి దారిచూపే దీపం అని అర్థం. ఉపాధ్యాయుడికి విద్యార్థులు, పాఠశాల యాజమాన్యం, సమాజంతో ఉన్న పరస్పర సంబంధాల వల్ల సాధికారత లభిస్తుంది. ఉపాధ్యాయుల సాధికారత.. ఉపాధ్యాయుని, పాఠశాల స్థాయిపై ఆధారపడి ఉంటుంది.

* ఈ పాఠ్యాంశంలో ప్రధానంగా ఉపాధ్యాయుల రూప చిత్రం, వారి లక్షణాంశాలు, ఉపాధ్యాయులకు లభించిన వృత్తి పరమైన శిక్షణ, విద్యా ప్రణాళికల మౌలిక లక్ష్యాలు, విద్యార్థుల ఉపలబ్ధి-మూల్యాంకనం తదితర అంశాలను చదవాలి. ఉపాధ్యాయుల వృత్తి ప్రవర్తనా నియమావళి (1977) చాలా ముఖ్యమైన అంశం.
* ఉపాధ్యాయ విద్యకు సంబంధించి జాతీయ ఉపాధ్యాయ విద్యా మండలి(ఎన్‌సీటీఈ); రాష్ట్ర విద్యా పరిశోధన, శిక్షణ మండలి(ఎస్‌సీఈఆర్‌టీ); విద్యా సాంకేతిక సంస్థ (ఎస్ఐఈటీ); జిల్లా విద్య, శిక్షణ సంస్థ (డైట్), కేంద్రీయ విద్యా సాంకేతిక సంస్థ (సీఐఈటీ) తదితర సంస్థల సిఫార్సులను అధ్యయనం చేయాలి.

* ఉపాధ్యాయుని సాధికారతను ప్రభావితం చేసే వాటిలో ముఖ్యమైంది? (2)
  1) పాఠశాల 2) పాఠ్యపుస్తకాలు
  3) ఉపాధ్యాయుని రూపచిత్రం 4) ఉపాధ్యాయుని ప్రవర్తన

* దేశంలో ఉపాధ్యాయ విద్యకు సంబంధించి విధాన నిర్ణయాలు తీసుకునే అత్యున్నత సంస్థ? (2)
  1) సీసీఆర్‌టీ 2) ఎన్‌సీటీఈ 3) ఎన్‌సీఈఆర్‌టీ 4) ఎస్‌సీఈఆర్‌టీ

* ప్రాంతీయ విద్యా సంస్థ ఎక్కడ ఉంది? (3)
  1) హైదరాబాద్ 2) చెన్నై 3) మైసూర్ 4) ముంబై

## వర్తమాన భారతదేశంలో విద్యా సంబంధ అంశాలు

పాఠ్యాంశాలన్నింటిలోనూ 'వర్తమాన భారతదేశంలో విద్యా సంబంధ అంశాలు' పాఠ్యాంశం చాలా ముఖ్యమైంది. దీన్నుంచి అధిక ప్రశ్నలు వస్తున్నాయి.

**ముఖ్య అంశాలు:** పర్యావరణ విద్య, ప్రజాస్వామ్యం, అర్థికశాస్త్రంలో విద్యా విధానం,సాక్షరతా భారత్, జనాభా నియంత్రణ కార్యక్రమంపై విద్య ప్రభావం, కుటుంబ జీవన విద్య, విపత్తు నిర్వహణ, సమ్మిళిత విద్య, ప్రపంచీకరణ-విద్య ప్రభావం, ఆంధ్రప్రదేశ్ ఓపెన్ స్కూల్స్ విధానం తదితర అంశాలను అవగాహన చేసుకొని, అభ్యసించాలి. వీటికి సంబంధించిన వర్తమాన అంశాలను తప్పనిసరిగా చదివితే ఈ విభాగంలో ఎక్కువ మార్కుల సాధనకు వీలవుతుంది.

* సంచార విజ్ఞాన కేంద్రాల్లో ఇవి ఉంటాయి? (4)
  1) సినిమా ప్రొజెక్టర్ 2) టేప్ రికార్డర్ 3) రేడియో, కంప్యూటర్ 4) పైవన్నీ



www.sakshieducation.com

* ఆటిజం అనేది ఒక... (1)

1) శారీరక వైకల్యం 2) మానసిక వైకల్యం 3) భౌతిక వైకల్యం 4) భాష వైకల్యం.

* తివారీ కమిటీ దేనికి సంబంధించింది? (3)

1) కౌమార విద్య 2) నైతిక విద్య 3) పర్యావరణం 4) వ్యర్థ భూముల విద్య

* పర్యావరణం అనేది ఏ పదం నుంచి వచ్చింది? (2)

1) ఎన్వార్ 2) ఎన్విరాన్ 3) ఎన్వైర్ 4) ఏదీకాదు

* 'కుటుంబం' అనేది సామాజీకరణకు అత్యంత ముఖ్యమైన కారకం అని అన్నది? (1)

1) లిండే 2) విలియమ్స్ 3) మార్షల్ 4) అరిస్టాటిల్

## చట్టాలు- హక్కులు, బాలల మానవ హక్కులు

ఇందులో ప్రధానంగా విద్యా హక్కు చట్టం-2009; బాలల హక్కుల విద్య; మానవ హక్కులు; సమాచార హక్కు చట్టం-2005 అంశాలున్నాయి.

**ముఖ్య అంశాలు:** 6-14 ఏళ్లలోపు బాలబాలికలందరికీ ఉచిత, నిర్బంధ విద్యను అందించడంలో సంబంధిత ప్రభుత్వం, స్థానిక ప్రభుత్వం, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల బాధ్యతలు; పాఠ్య ప్రణాళిక; ప్రాథమిక విద్యను పూర్తిచేయడం; బాలల హక్కుల సంరక్షణ తదితర అంశాలు ముఖ్యమైనవి.

* బాలల హక్కులకు సంబంధించి రాజ్యాంగంలో కల్పిం చే సదుపాయాలతో పాటు ప్రభుత్వ గనుల చట్టం (1952), ఫ్యాక్టరీ చట్టం(1982), ప్లాంటేషన్ కార్మిక చట్టం(1951) తదితర చట్టాల్లోని అంశాలను చదవాలి.
* మానవ హక్కులకు రాజ్యాంగం కల్పించిన సదుపాయాలు; సమాచార హక్కు చట్టం (2005); అధికార యంత్రాంగాల విధులు; కేంద్ర, రాష్ట్ర సమాచార కమిషన్‌లు-అధికారాలు, విధులు, అప్పీళ్లు, జరిమానాలు వంటి అంశాలు ప్రధానమైనవి.
* ఉచిత నిర్బంధ విద్యకు బాలల హక్కు చట్టం-2009 వర్తించని రాష్ట్రం? (2)

1) కేరళ 2) జమ్మూకాశ్మీర్ 3) తమిళనాడు 4) అరుణాచల్‌ప్రదేశ్

## జాతీయ పాఠ్యప్రణాళికా చట్టం (2005)

పాఠ్యప్రణాళికా చట్రాన్ని పునఃసమీక్షించేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఆధారంగా జాతీయ పాఠ్యప్రణాళిక చట్రం-2005ను రూపొందించారు.

**ముఖ్యమైన అంశాలు:** పాఠశాల వెలుపలి జీవితానికి జ్ఞానరాశిని అన్వయించడం; కంఠస్థ పద్ధతులకు స్వస్తిపలకడం, శిశు కేంద్రంగా రూపొందించడం, సరళమైన మూల్యాంకన విధానాలను రూపొందించడం తదితర అంశాలు ప్రధానమైనవి.

* జాతీయ పాఠ్యప్రణాళిక చట్రం-2005లో దృక్పథం, అభ్యసనం-జ్ఞానం, పాఠ్యాంశాలు-పాఠశాల స్థాయిలు-మూల్యాంకనం, పాఠశాల, తరగతి వాతావరణం, సంస్థాగత సంస్కరణలు తదితర అంశాలను క్షుణ్నంగా చదవాలి.
* జాతీయ పాఠ్యప్రణాళిక చట్రం రూపకల్పనకు కృషి చేసినది? (4)

1) ఎన్‌సీఎఫ్ 2) ఆర్‌టీఈ 3) ఎన్‌సీఈఆర్‌టీ 4) 1, 3

* జాతీయ పాఠ్యప్రణాళిక చట్రం ముఖ్యంగా ఎవరికి సూచనలిస్తుంది? (3)
  1) ప్రభుత్వానికి 2) శాస్త్రవేత్తలకు 3) ఉపాధ్యాయులకు 4) తల్లిదండ్రులకు

* ఉపాధ్యాయుల భర్తీకి సంబంధించిన కమిషన్? (3)
  1) యశ్‌పాల్ కమిటీ 2) రాధాకృష్ణన్ కమిటీ
  3) చటోపాధ్యాయ కమిషన్ 4) ఈశ్వరీభాయ్ పటేల్ కమిటీ

* ప్రపంచ విద్యా పర్యవేక్షణ నివేదికను ప్రచురించిన వారు? (2)
  1) ఎస్‌సీఈఆర్‌టీ 2) యునెస్కో 3) ఎన్‌సీఈఆర్‌టీ 4) యునిసెఫ్

www.sakshieducation.com